క్లుప్తంగా

కళ్లకు గంతలు కట్టుకొని స్కూల్ స్వీపర్ల నిరసన

భువనగిరిటౌన్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జెడ్పీ కార్యాలయం ఎదుట స్కూల్ స్వీపర్లు బుధవారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె చంద్రయ్య, వడ్డేమాను నరసింహ, ఉపాధ్యక్షుడు బైరు జంగయ్య, సహాయ కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి తుమూకుంట రమేష్, బాలమణి, తడక భిక్ష పతి, మల్లెల స్వామి పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా నవీన్‌కుమార్

వలిగొండ : మండల కేంద్రంలో బుధవారం తెలుగుదేశం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కల్లూరి నవీన్ కుమార్ ను, ప్రధాన కార్యదర్శిగా గుంటి నరేందర్ , గౌరవ అధ్యక్షుడిగా రాచకొండ అంజయ్య, ఉపాధ్యక్షుడిగా బొడ్డు శంకర్, కోశాధికారిగా గంగాపురం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడిగా రచ్చ వెంకటేష్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మన్నే సంజీవరావు, వెంకటేశం, లైక్ష్మయ్య, కొండల్ రెడ్డి , నరసింహ, ధనుంజయ్య పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

బీబీనగర్: పరిసరాల పరిశుభ్రత పాటించాలని హెచ్‌పీసీఎల్ డీజీఎం రఘుపతి అన్నారు. మండలంలోని పడమటిసోమారం, వెంకిర్యాల గ్రామాల్లో ఘట్‌కేసర్ పరిధిలో గల హెచ్‌పీసీఎల్ పెట్రోలియం పైపులైన్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అయ్యప్ప, మునినాయక్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

భువనగిరిటౌన్ : ఆర్‌టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్‌టీసీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌టీసీ కార్మికుల సంఘం నాయకులు మంగ, నల్లమాస జగదీష్ గౌడ్, మార్తా కృష్ణ, రంగా శ్రీనివాస్ గౌడ్, యాదప్ప, రమేష్, శోభన్ బాబు పాల్గొన్నారు.

నోటు బుక్స్ పంపిణీ

భువనగిరి : పట్టణంలోని అర్బన్‌కాలనీలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో బుధవారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పడమటి జగన్మోహన్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్, ఆగేశ్వర్ రావు, వేమూరి అశోక్‌కుమార్‌గౌడ్, నర్సింగ్ రావు, సత్యనారాయణరెడ్డి, నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలి

భువనగిరిటౌన్ : చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకుని ఎదగాలని చేనేత శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జయరామ్, ఏడీ విద్యాసాగర్ అన్నారు. బుధవారం పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు నిర్వహించిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత శాఖ ఏఈ కిషన్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కస్తూరి భిక్షపతి,ఆంజనేయులు, నరసింహ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : ఈ నెల 15న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బీసీల రాజకీయ ప్లీనరీ సంబంధించిన పోస్టర్‌ను బుధవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అచ్చయ్య, మాయ దశరథ , వెంకటేష్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

మోత్కూరు : ఈ నెల 15న నిర్వహించనున్న బీసీల రాజకీయ ప్లీనరీ పోస్టర్‌ను బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలోబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గనగాని నాగరాజు గౌడ్, వరికుప్పల మధు, గుండు శ్రీను, ధీటి సందీప్, బండి భరత్ గౌడ్, సోమయ్య, మందుల సురేష్, శేఖరాచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్య పారిశ్రామిక సొసైటీల చీఫ్ ప్రమోటర్ పాశం సంజయ్‌బాబు అన్నారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఉమ్మడి మోత్కూరు మండల మత్స్య పారిశ్రామిక సొసైటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్‌బాబును మోత్కూరు మత్స్య సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్యగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెంట నర్సింహ, హరినాథ్, భీమయ్య, రమేష్, సీతయ్య, నాగయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని కలిసిన గూడూరు



భువనగిరి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కిషన్‌రెడ్డిని బుధవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై నిరసన



భువనగిరి : రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భూదాన్‌పోచంపల్లి : రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి : ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసిస్తూ మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్, ఓరుగంటి రమేష్, కోట గోవర్ధన్, సందీప్, ప్రవీణ్, బాలరాజు, రామస్వామి పాల్గొన్నారు. అలాగే అనాజీపురంగ్రామంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో భువనగిరి–చిట్యాల ప్రధాన రహదారి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అశోక్, నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని కూనూరు గ్రామంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో సర్పంచ్ మురళీ, ఉప సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్య క్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో సర్పంచ్ ఎసిరెడ్డి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గంపల విజయ్‌కుమార్, పీఏసీఎస్ డైరక్టర్ సుందర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, పాపట్ల నరహరి, కౌన్సిలర్ నాగరాజు, కసావు శ్రీనివాస్‌గౌడ్, బాలయ్య, క్లైం స్వాతి, శిఖ శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహగౌడ్, గౌళికార్ రాజేష్, కొన్యాల నర్సింహరెడ్డి, తుమ్మల సుధాకర్, ఆరె శివకుమార్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, రావుల శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, బాలనర్సింహ, లక్ష్మణ్, మల్లేశ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మోటకొండూర్: రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బొట్ల యాదయ్య, ఎగ్గిడి క్రిష్ణ, లింగం, గంగారెడ్డి, గౌరయ్య, మోహన్, మధు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ. ఖలీల్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, సంగి వేణుగోపాల్, ఎం.బాల్‌రెడ్డి, భాషిరెడ్డి, శ్రీనివాస్, దశరథ గుప్తా, రాంమల్లు, శ్రీనివాస్, సైదులు, రవి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కొలుపుల అమరేందర్, తుమ్మల వెంకట్ రెడ్డి, పలుసం రమేష్ ,పనుమటి మమత నరేందర్ రెడ్డి, శ్రీను, సంజీవ రెడ్డి, ఎమ్మె లింగ స్వామి, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మిశ్రీనివాస్, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ఉచిత విద్యుత్ పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రేవంత్‌రెడ్డి బొమ్మను దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, కత్తుల లక్ష్మయ్య, గుత్త ప్రేంచందర్‌రెడ్డి, వీరమళ్ల వెంకటేశం, సత్తిరెడ్డి, దోనూరి జైపాల్‌రెడ్డి, సుర్వి యాదయ్య, సామల భాస్కర్, గౌస్ ద్దిన్‌ఖురేషి పాల్గొన్నారు.



మోటకొండూర్: రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఆలేరురూరల్ : రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



బీబీనగర్ : రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు కుట్ర



రామన్నపేట : కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ స్వాగత ద్వారంతో సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. అదేవిధంగా దుబ్బాక గ్రామంలో రూ. 40 లక్షలు, మునిపంపుల గ్రామంలో రూ. 30 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం, పీఏసీఎస్, రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు నంద్యాల భిక్షంరెడ్డి, బొక్క మాధవరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మండడి ఉదయ్ రెడ్డి, మల్లేశం, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, స ర్పంచ్‌లు నీల జయలక్ష్మి, యాదాసు కవిత, గుత్తా నర్సిరెడ్డి, ఎడ్ల మహేందర్ రెడ్డి, క్రిష్ణారెడ్డి, స్వామి, సోమయ్య, రేఖ యాదయ్య, ముత్యాల సుజాత ఎంపీటీసీ పారిజాత, నర్సింహ, సతీష్, సుధీర్‌బాబు, పుష్పమ్మ, రమేష్, దయాకర్, శ్రీనివాస్, సాయి, రాంబాబు, అశోక్ పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం



భూదాన్‌పోచంపల్లి : పాఠశాలను బంద్ చేయిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మోత్కూరు : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బంద్ నిర్వహించారు. తరగతులను బహిష్కరించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్, నాయకులు సుర్జీత్, చింటు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతును కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేయించారు. కార్యక్రమంలో భిక్షం, నార్కట్‌పల్లి కుమార్ రవి పాల్గొన్నారు.

గుండాల : విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. కార్యక్రమంలో సత్తి బాబు, సైదులు, సతీష్, సుజ్జి పాల్గొన్నారు.

బొమ్మలరామారం: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా రాజునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరావత్ అఖిల్, సాయిరాం, గణేశ్, వెంకటేశం, రాజశేఖర్ పాల్గొన్నారు.

వలిగొండ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, జ్యోతిబసు, విష్ణు, బుగ్గ ఉదయ్ కిరణ్ ,వేముల రమేష్ ,బలరాం,బుగ్గ సంపత్ , ప్రేమ్ చంద్ ,సంజయ్ మనోజ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో గంగదేవి సాయినాథ్ , గోదాసు అజయ్, ఇట్టమోని శశిధర్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా రాజునాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యాసంస్థలను బంద్ చేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పోతరాజు జహంగీర్, అఖిల్, సాయిరాం, గణేశ్, వెంకటేశ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



భువనగిరి : ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

భువనగిరి : పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం పట్టణ కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల విద్యాధికారి కార్యాలయం వద్ద ధర్నా చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, జిన్న కృష్ణ, అనసూర్య, సంధ్య, లక్ష్మీ, పద్మ, లలిత, నిర్మల, అరుణ, రాజమ్మ, వసంత, యాదమ్మ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్ష బుధవారం కొనసాగింది. కార్యక్రమంలో ఆ సంఘం నాయకురాలు భాగ్య , బల్లాడి వెంకటమ్మ, అర్చన, అంజమ్మ, జ్యోతి, రమా, జయమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట బుధవారం మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దోనూరి నర్సిరెడ్డి, కొంగరి మారయ్య, చింతకింది చంద్రమ్మ, ఉస్మాన్, పుష్పలత, భాగ్యమ్మ, పద్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు చేశారు. కార్యకరమంలో క్రిష్ణ, ఇమ్రాన్, ముంతాజ్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మధ్యాహ్న భోజన బిల్లులు ఇప్పించాలని కోరుతూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు బుధవారం ఎంఆర్‌సీ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మి, సుజాత, ఉమ, రేణుక, జాన్సి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మోత్కూరు : మండల కేంద్రానికి చెందిన గుంటి ఆనందం కుమారుడు గుంటి అశోక్‌కు మంజూరైన రూ.36 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బుధవారం కౌన్సిలర్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి అందజేశారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, శ్రీను, ఆనందం, దేవా, ప్రభాకర్, క్రాంతికుమార్‌రెడ్డి, సోమయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రానికి చెందిన జూపల్లి మంజూల బర్త అశోక్‌కు మంజూరైన రూ.2లక్షల ఎల్ఓసీని ఎమ్మెల్యే గొంగిడి సునీత బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి భరత్, గూదె బాలనర్సయ్య, ఉపసర్పంచ్ ఉపేందర్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన భాస్కర్‌కు మంజూరైన రూ. 5లక్షల ఎల్ఓసీని బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి, చింతల సుదర్శన్‌రెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణవేణి, శ్రీకాంత్‌గౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నోముల రాంరెడ్డి ఆశయసాధనకు కృషిచేయాలి

వలిగొండ : నోముల రాంరెడ్డి ఆశయసాధనకు కృషిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మండలంలోని సంగెం గ్రామంలో బుధవారం ఆయన వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపం వద్ద ఎర్రజెండాను ఎగురవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాటూరి బాల రాజు, సిర్పంగి స్వామీ, గడ్డం వెంకటేష్, కీసరి రామ్ రెడ్డి, కృష్ణ, పబ్బతి మల్లేశం, జంగయ్య, జాంగా రెడ్డి, శంకర్సయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చొల్లేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య (ఆర్‌బీఎస్‌కే) ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ టీమ్ వైద్య పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్ మల్లిఖార్జున్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భాస్కరాచారికి సన్మానం

మోత్కూరు : రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు, సామాజిక సేవా కార్యకర్త, మెగా ఐకాన్ అవార్డు గ్రహీత సూరోజు భాస్కరాచారిని బుధవారం మండల రిటైర్డ్ ఉద్యోగులు సంఘం ఆధ్వర్యంలో, బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ డైరెక్టర్ చేతరాశి అంజయ్య, ప్రధానోపాధ్యాయులు రవి, నర్సింహ్మారెడ్డి, శ్రీనివాసులు, కరుణాకర్, ఎస్.స్వప్న, ఝాన్సీ, ఎం.కృష్ణ, యాదిరెడ్డి, వల్లభాయ్, రచ్చ భారతి, యాదగిరి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

బొమ్మలరామారం: ఎరుకల సంఘం మండల కమిటీని బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కూతాడి సురేశ్‌కుమార్ సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కెసారం నాగరాజు, కోశాధికారిగా కుర్రకుల లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా కేసారం ఎల్లయ్య, కుర్రకుల నవీన్, సభ్యులుగా పరశరాములు, కళ, లావణ్య, యదయ్య, రవి, ఉపేందర్,మహేశ్, బాల్‌రాజు, శ్రీనివాస్, నాగరాజులను ఎన్నుకున్నారు.

కొనసాగుతున్న సమ్మె

సాక్షి నెట్‌వర్క్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు.



ఆలేరురూరల్ : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న జనగాం ఉపేందర్‌రెడ్డి



రామన్నపేట : మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు



ఆత్మకూరు(ఎం) : సమ్మెలో పాల్గొన్న జీపీ సిబ్బంది

రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే



భువనగిరిటౌన్ : సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



మోత్కూరు : కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆలేరురూరల్ : రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్‌దేనని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమలో ఎంపీపీ అశోక్, వెంకటస్వామి, సిగింల్ విండో డైరెక్టర్ కట్టె గొమ్ముల సాగర్, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, ఎజాజ్, లోకేష్, విక్రమ్, అజయ్, దశరథ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించాడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్‌యాదవ్, భారత లవకుమార్ , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, వెంకటేశ్, రాఘవరెడ్డి, సతీష్‌చారి, ప్రకాశ్‌రెడ్డి, శశికళ, తోట శ్రీనివాస్, పాండు, కుమార్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ నాయకులు వక్రీకరించడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, కందడి అనంతరెడ్డి, జెన్నాయి కోడె నగేష్, వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ నవ్య, మల్లేశం గౌడ్, హన్మంతు గౌడ్, లక్ష్మారెడ్డి, యాదగిరి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కూర వెంకటేష్, తంగళ్లపల్లి రవికుమార్, దొనకొండ వనిత కుక్క దూకు సోమయ్య, చిక్కుల వెంకటేష్, కోట పెద్ద స్వామి, పిట్టల బాలరాజ్, బీసుకుంట్ల సత్యనారాయణ, ఎండీ మజార్, ఎండీ నజీర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించి, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాగా దిష్టిబొమ్మ దహనాన్ని స్థానిక పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజుగౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, కలకుంట్ల బాల్‌నర్సయ్యగౌడ్, మొలుగు శ్రీరాములు, బండారి హరిప్రసాద్, హేలేందర్‌రెడ్డి, గుండు నర్సింహ, భరత్‌గౌడ్, ముక్కెర్ల వెంకటేష్, బూడిద భాస్కర్, గుడ్ల నరేష్, బొజ్జ సాంబేష్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, ఎంపీటీసీ గోళి నరేంధర్‌రెడ్డి, బెండ ప్రవీణ్, తాళ్ల జంగయ్యగౌడ్, శ్రీనివాస్, మహేష్, వాసుదేవ్, రఘు, సాయి, జంగయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్ యాదయ్య, అక్బర్ అలీ, మారయ్య, వెంకటేశం, మార్కెండేయ, పాండు, సత్యం పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మదహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి , సామ రాంరెడ్డి, ఉలిపె మల్లేశం, బొళ్ల శ్రీనివాస్, సంజీవ రెడ్డి,కాసుల వెంకన్న, కంకల కిష్టయ్య, సహదేవ, సుధాకర్ పాల్గొన్నారు.

మోత్కూరు : ఉచిత విద్యుత్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం మోత్కూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, నాయకులు పఠ్రెపాటి యుగేంధర్, అవిశెట్టి అవిలుమల్లు, కారు పోతుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి యాదయ్య, వెంకన్న గౌడ్, సురేష్, రాములు, అంజయ్య, శ్రీను పాల్గొన్నారు.

తుర్కపల్లి: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి , ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, ప్రతిభరాజేశ్‌నాయక్, చాడ భాస్కర్‌రెడ్డి, రఘు, శేఖర్‌రెడ్డి, నిఖిల్, భూపాల్‌రెడ్డి, వెంకటేశ్, చందన్‌నాయక్, శివనాయక్, వినోద్‌నాయక్, మహిపాల్‌రెడ్డి, పట్టునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, విఠల్ నాయక్, సుధాకర్, వీరయ్య, నరేష్, రవీంద్రనాథ్ చౌహాన్ పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట సబ్‌స్టేషన్ ఎదుట బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దీన్‌లు క్రిష్ణమూర్తి, మహబూబ్‌అలీ, గురుకు శివ, మహ్మద్ జానీ, మేడి శంకరయ్య, మహేశ్వరం అశోక్, లింగస్వామి, ఐలాపురం సోమయ్య, లక్ష్మయ్య, మేడి రాజశేఖర్, ఇంతియాజ్, రిజ్వాన్ పాల్గొన్నారు.

ఓడిపోతామనే భయంతోనే రాద్ధాంతం

చౌటుప్పల్ : వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే బీఆర్‌ఎస్ రాద్ధాంతం చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని దహనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్, మండల అధ్యక్షులు సుర్వి నర్సింహ్మాగౌడ్, బోయ దేవేందర్, అచ్చయ్య, రాజిరెడ్డి, నాగరాజు, రాజేష్, భార్గవ్, నర్సింహ పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం : కేసీఆర్ దిషిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



వలిగొండ : సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఆలేరురూరల్ : సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

రైల్వే అండర్‌పాస్ పనుల పరిశీలన

భువనగిరి: పట్టణంలోని అర్బన్ కాలనీ నుంచి వరంగల్–హైదరాబాద్ ప్రధాన రహదారి వరకు చేపట్టిన రైల్వే అండర్ రోడ్డు పునర్నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం 6వ వార్డులోని హన్మాన్‌వాడలో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 28వ వార్డులోని ఆజాద్‌రోడ్డులో జరుగుతున్న అండర్ గౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన తాటిపాముల శ్రవన్‌కు గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి బుధవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వయం ఉపాధిపొందాలన్నారు. ఆయన వెంట నాయకులు కర్రె రమేష్, పాశం సతీష్‌రెడ్డి, ఎడ్ల శ్రీధర్‌రెడ్డి, వరికుప్పల కాశీరాం, కనుతాల నర్సిరెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి పలువురు గ్రామస్తులు, నాయకులు తదిరతరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

చౌటుప్పల్ : గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన గీత కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సందర్భంగా ఆయనను పలువురు గీత కార్మికులు సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బాలకృష్ణ, శ్రీనివాస్, ఎంఎస్‌గౌడ్, మల్లేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.